స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 120 | శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 120 | FRIDAY, SEPTEMBER 18, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


విలీన పోరాట స్ఫూర్తితో
## అరాచక శక్తులను గద్దె దించుతాం

- సెప్టెంబర్ 17 పోరాట చరిత్రపై కాంగ్రెస్, బీజేపీలు అబద్ధాలు చెబుతున్నాయి
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

2

# ప్రజల ఆత్మగౌరవమే ప్రజా పాలనకు పునాది

- రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సామాజిక న్యాయంతో ఆధునిక తెలంగాణ నిర్మాణం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):

ప్రజల ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే ప్రజా పాలనకు పునాదులని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. రాష్ట్ర స్వేచ్ఛ, హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధులకు నివాళులర్పించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజని, నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. తెలంగాణ నేల తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు పుట్టినిల్లుగా నిలిచిందని సీఎం అన్నారు. సమ్మక్క–సారలమ్మల పోరాటం నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావమని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనమైందని, ఈ చారిత్రక సందర్భాన్ని ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం, హక్కులను కాపాడటం, ప్రభుత్వ వనరులు అందరికీ చేరేలా చూడటమే ప్రజా పాలన లక్ష్యమని వివరించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి, రూ.20,616 కోట్లు విడుదల చేయడం ద్వారా 25.35 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం కల్పించామని చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని, సన్నధాన్యానికి క్వింటా ల్‌కు రూ.500 బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ పరిపాలనలో సంస్కరణలు మిగతా 2లో..



ఇరు కుటుంబాల ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో

# విచారణకు సిద్ధం

- ముఖ్యమంత్రికి దమ్ముంటే సవాల్ స్వీకరించాలి
- కేసీఆర్, రేవంత్ కుటుంబాల ఆస్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి
- ఫామ్‌హౌస్ భూముల ఆరోపణలపై రేవంత్ క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన 1954 సంవత్సరం నుంచి నేటి వరకు, అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇరు కుటుంబాల ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ముఖ్యమంత్రికి ధైర్యం ఉంటే ఈ సవాల్‌ను స్వీకరించి విచారణకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే సిట్‌లు, ఇతర దర్యాప్తు సంస్థలతో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్



కోరారు. తమ కుటుంబం వైపు ఏ తప్పు బయటపడినా చట్టపరంగా ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గతంలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలపై స్పందిస్తూ, 1,000 ఎకరాల భూమి ఉందని పదేపదే ఆరోపించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు 67 ఎకరాల విషయాన్ని ప్రస్తావించారని అన్నారు. మిగిలిన భూముల వివరాలు చూపిస్తే వాటిని ప్రభుత్వానికి రాసిస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ ఎన్నికల అఫిడవిట్‌లలో భూముల వివరాలు వెల్లడించారని, వ్యవసాయ భూములకు ఆదాయపు పన్ను, స్టాంపు డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. తప్పుడు ప్రచారానికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతోనే బీఆర్ఎస్ సభ్యులను శాసనసభ నుంచి సస్పెండ్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీతో కుమ్మక్కై ముఖ్యమంత్రి అసెంబ్లీని ఏకపక్షంగా మిగతా 2లో..



హైదరాబాద్‌లో
# హార్వర్డ్ కోర్సులు

- డిసెంబరు నుంచి ఔత్సాహికులకు ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులోకి..
- ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్‌ను తీర్చిదిద్దుతున్నాం
- యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో సీఎం రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

వచ్చే డిసెంబరు నుంచి హైదరాబాద్‌లోని ఔత్సాహికులకు.. హార్వర్డ్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే లక్ష్యంతో.. గురువారం ఆయన ఎంసీఆర్ హెచ్ఆర్డీలో యూకే బిజినెస్ స్కూల్స్ బృందంతో సమావేశమయ్యారు. యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు కరణ్ మిగతా 2లో..

2004 వరకు కేసీఆర్‌కు
# ఎకరా భూమి లేదు

- నాటి ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనే వెల్లడించారు
- కేటీఆర్ పేరుతో ఉన్న వ్యవసాయ భూమి ఎకరా అని 2009 అఫిడవిట్లో చూపారు
- ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయ్?
- భూస్వాముల కుటుంబమైతే.. భూముల వివరాలు ఎందుకు దాచారు?
- నిలదీసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు.. ఉద్యమకారులకు అప్పులని వ్యాఖ్య

హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 17 (వార్త వేదిక సూర్య):

తనకు 2004 వరకు ఒక్క ఎకరం భూమి కూడా లేదని అదే ఏడాది కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ స్వయంగా వెల్లడించారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సున్నా ఎకరాల నుంచి వేల కోట్ల ఆస్తులకు ఎదిగిన భూబకాసురుడు కేసీఆర్ అని గురువారం ఎక్స్ వేదికగా మంత్రి మండిపడ్డారు. ఎకరా భూమి కూడా లేదని తెలిపిన కేసీఆర్‌కు.. ఇప్పుడు 440 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక పదేళ్ల పాలనలో కేసీఆర్ భూములు భారీగా పెరిగాయని 2004 నాటి ఆయన ఎన్నికల అఫిడవిట్ స్పష్టం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కుటుంబానికి రూ.కోట్ల ఆస్తులు సమకూరితే.. తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలాయన్నారు. ఇవాళ కేసీఆర్ వద్ద మిగతా 2లో..





నల్లగొండను హైదరాబాద్ తరహాలో
# అభివృద్ధి చేస్తా

- ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తిచేసి సాగు, తాగునీరు అందిస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక వార్త):

నల్లగొండ జిల్లాను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ నియోజకవర్గంతో పాటు మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిప్పర్తి మండలంలో రూ.111 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులు, రహదారి పనులకు, మాడుగులపల్లి మండలం చెరువుపల్లిలో రూ.35 కోట్లతో చేపట్టే రహదారి విస్తరణ పనులకు గురువారం మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తిప్పర్తి, కనగల్ మండలాల్లో మిగతా 2లో..

# సంక్షేమం– అభివృద్ధి సమన్వయంతో పాలన

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన..
- ఖమ్మం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి ప్రవేశించిందని పేర్కొన్నారు. సంస్థానాల విలీనంతో దేశం ఏకీకృతమైందని, స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా మిగతా 2లో..



రైతులు తలెత్తుకుని తిరిగేలా
# ప్రజా పాలన

- రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికే మార్గదర్శిగా మారుతుంది: మంత్రి తుమ్మల



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):

నిరంకుశ పాలనను తరిమికొట్టి హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారతదేశంలో విలీనమైన చారిత్రక రోజు సెప్టెంబర్ 17 అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణ భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 120
శుక్రవారం 18 సెప్టెంబర్, 2026

## నల్లగొండను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

రూ.30కోట్లతో ఆసుపత్రులు, తిప్పర్తిలో రూ.14.70 కోట్లతో సమీకృత కార్యాలయ సముదాయం, రూ.6 కోట్లతో జూనియర్ కళాశాలతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి జిల్లాకు సాగు, తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. సొరంగ మార్గం పూర్తయితే తన జన్మ ధన్యమవుతుందని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో వంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ నాయకత్వానికి అనుకూలంగా వ్యవహరించి తెలంగాణకు అన్యాయం చేశారని ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలిస్తున్నారని, దీనివల్ల నల్లగొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కృష్ణా నది పరివాహక జిల్లాల్లోని 36 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ 30 స్థానాలు గెలుచుకుందని తెలిపారు. ఈ అంశాలపై ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన సమాధానం చెప్పారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేపట్టనున్న పాదయాత్రపైనా మంత్రి విమర్శలు చేశారు. పాదయాత్రలు, ఇతర కార్యక్రమాలు చేసినంత మాత్రాన ప్రజల మద్దతు లభించదని అన్నారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కేటీఆర్ ఎప్పుడైనా ప్రజల్లో ఉన్నారా, ప్రజలకు సహాయం చేశారా అని ప్రశ్నించారు. ప్రజా జీవితంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు.

### ఆస్తులపై ఆరోపణలు

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలు అధికారంలో ఉన్న సమయంలో అక్రమంగా భూములు సంపాదించి ఆస్తులు పెంచుకున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ దళితులు, అసైన్డ్ భూములను ఆక్రమించుకున్నారని విమర్శించారు. కేటీఆర్, హరీశ్‌రావులు వందల ఎకరాల భూములను అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. మంత్రి పదవికి ముందు సాధారణ జీవితం గడిపిన జగదీశ్‌రెడ్డి అనంతరం మొయినాబాద్ ప్రాంతంలో 50 ఎకరాల్లో ఫామ్‌హౌస్ నిర్మించుకున్నారని పేర్కొంటూ వారి ఆస్తులు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. తాను ఆరుసార్లు ఎన్నికై ప్రజల మన్ననలు పొందానని, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని మంత్రి తెలిపారు. నల్లగొండ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## విలీన పోరాట స్ఫూర్తితో అరాచక శక్తులను గద్దె దించుతాం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో ప్రస్తుత అరాచక శక్తులకు వ్యతిరేకంగా పోరాడతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమైన రోజని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వక్రీకరిస్తున్నాయని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన ఆధ్వర్యంలోనే పోరాటం జరిగిందని చెబుతోందని, బీజేపీ మాత్రం ముస్లిం పాలకుడిపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. వాస్తవానికి ప్రజలు తమకు జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా సంఘటితమై పోరాటాలు చేశారని తెలిపారు. వట్టికోట ఆళ్వార్‌స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి మహనీయులు ప్రజలను చైతన్యపరిచేందుకు కృషి చేశారని, ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా సైకిళ్లపై తిరుగుతూ ఉద్యమాన్ని బలోపేతం చేశారని చెప్పారు. ఆంధ్ర మహాసభల ఏర్పాటు ద్వారా ప్రజలను సంఘటితం చేశారని కవిత తెలిపారు. కాళోజీ, దాశరథి, షోయబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్ వంటి కవులు, మేధావులు ప్రజల్లో చైతన్యం నింపారని పేర్కొన్నారు. జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో హిందువులు, ముస్లింలు సహా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. ప్రజల్లో చైతన్యం పెరిగిన తర్వాతే దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ వంటి పోరాట యోధుల ఉద్యమ స్ఫూర్తిని చూడగలిగామని అన్నారు. మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, సురవరం ప్రతాపరెడ్డి తదితరులు ప్రజలను సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. అప్పటి దాష్టీకాలకు వ్యతిరేకంగా ప్రజలే దండు కట్టి తమను తాము రక్షించుకున్నారని తెలిపారు. తెలంగాణ పోరాట సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తమ హక్కుల కోసం పోరాడారని అన్నారు.

# ప్రజల ఆత్మగౌరవమే ప్రజా పాలనకు పునాది

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చామని, భూధార్, కృత్రిమ మేధ ఆధారిత భూమిత్ర సేవలను ప్రారంభించామని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా కోసం న్యాయపోరాటం చేస్తున్నామని, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, గృహజ్యోతి కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు అనుసంధాన రుణాలు, వడ్డీ రాయితీలు అందిస్తున్నామని, మహిళా మార్ట్‌లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా ఆదాయ అవకాశాలు పెంచుతున్నామని వివరించారు. సామాజిక న్యాయాన్ని సాధించేందుకు కుల, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలపై సర్వే నిర్వహించామని సీఎం పేర్కొన్నారు. సర్వే గణాంకాల ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టామని అన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్లుగా అభివర్ణించిన ఆయన.. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని వివరించారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందని, సనత్‌నగర్‌లో మర్రి చెన్నారెడ్డి టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. అల్వాల్, ఎల్‌బీనగర్‌లో టిమ్స్ ఆసుపత్రులను త్వరలో ప్రారంభిస్తామని, వరంగల్‌లో 2 వేల పడకలతో టిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా పూర్తి చేశామని, యువత నైపుణ్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్–2047 ప్రణాళికలను రూపొందించామని ముఖ్యమంత్రి తెలిపారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. సుమారు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్–జీరో స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని, ఏఐ డేటా సెంటర్లు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య, జీవశాస్త్రాల ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రహదారులు, మెట్రో, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తున్నామని సీఎం అన్నారు. నీటి, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సహకరించాలని మీడియాను కోరారు. చరిత్రను మరిచిపోకుండా, చరిత్ర దగ్గరే ఆగిపోకుండా పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు.

# ఇరు కుటుంబాల ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నడుపుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే శాసనసభ సమావేశాలను నెల రోజులపాటు పొడిగించి, బీఆర్ఎస్ సభ్యులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపై ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పింఛను, రైతులకు విద్యుత్, సాగునీరు, రైతుబంధు, రైతుబీమా వంటి అంశాలపై సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. రైతుబీమా ఎందుకు నిలిపివేశారో, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు చెల్లించడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయలేదని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు, రైతులకు విద్యుత్ సరఫరా, పరిశ్రమల ఇబ్బందులు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వంటి సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగలేదని కేటీఆర్ అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ రైతులకు నీటి విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతుబీమా ప్రీమియం చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆశా, అంగన్‌వాడీ సిబ్బందికి ఇచ్చిన వేతన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.

### సిరిసిల్ల భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి

సిరిసిల్ల పట్టణంలో దశాబ్దాల క్రితం పేదలు, కార్మికులకు కేటాయించిన స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జా భూములుగా చిత్రీకరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. జీవో 58, 59 కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల స్థలాలను క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చిందని గుర్తుచేశారు. సిరిసిల్ల పరిసర ప్రాంతాల్లోని భూములకు సంబంధించి ముఖ్యమంత్రి ఆరోపిస్తున్న 8,000 ఎకరాల వివరాలను సర్వే నంబర్లు, గ్రామాల పేర్లు, ఆక్రమణదారుల వివరాలతో అధికారిక శ్వేతపత్రం రూపంలో విడుదల చేయాలని సవాల్ చేశారు. వీర్నపల్లి మండలం రంగంపేటలో గిరిజన రైతులకు అటవీ హక్కుల చట్టం కింద ఇచ్చిన పోడు పట్టాలను సైతం కబ్జా భూములుగా పేర్కొంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ కక్షసాధింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించారు. పునరావాసం కింద గతంలో కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం అన్యాయమని అన్నారు. 22(ఏ) నిషేధిత జాబితా పేరుతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ అన్నారు. ప్రైవేటు భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబ ఆస్తులకు ఒక న్యాయం, సామాన్య ప్రజల భూములకు మరో న్యాయం ఉండకూడదని పేర్కొన్నారు. బలహీన వర్గాల ఆత్మగౌరవ భవనాల కోసం గత ప్రభుత్వం కోకాపేటలో భూములు కేటాయించిందని, ప్రస్తుత ప్రభుత్వం అదే తరహాలో భూములు కేటాయించిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో గిరిజన రిజర్వేషన్లను ఆరు శాతం నుంచి పది శాతానికి పెంచడంతో పాటు బంజారా భవన్, కొమురం భీమ్ భవనాలను నిర్మించామని కేటీఆర్ తెలిపారు. భూమిని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి సాధనంగా కేసీఆర్ చూశారని, ప్రస్తుత ముఖ్యమంత్రి మాత్రం భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపార వస్తువుగా చూస్తున్నారని విమర్శించారు.

### 'ప్రజల దృష్టి మళ్లించేందుకు కుట్రలు'

ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలుపై ప్రజల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ ఆరోపణలు, దర్యాప్తుల అంశాలను తెరపైకి తెస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వంటి మరిన్ని ఆరోపణలు చేసినా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన, 420 హామీల అమలుపై ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా తిరిగి వస్తారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ రాజకీయ పునరాగమనం ఉంటుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి నిలదీస్తామని ఆయన పేర్కొన్నారు.

### ఫామ్‌హౌస్ భూముల ఆరోపణలపై రేవంత్ క్షమాపణ చెప్పాలి

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించి ఇంతకాలం తప్పుడు ప్రచారం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వెయ్యి ఎకరాల్లో ఉందని గతంలో ఆరోపించిన రేవంత్‌రెడ్డి.. తాజాగా అసెంబ్లీలో అది కేవలం 67 ఎకరాలు మాత్రమేనని అంగీకరించారని పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేసీఆర్ పుట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తమ కుటుంబం కూడబెట్టిన ఆస్తులు, రేవంత్‌రెడ్డి పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఆయన కుటుంబం సంపాదించిన ఆస్తులపై హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రతి ఎన్నికల సందర్భంగా సమర్పించిన అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను వెల్లడించారని చెప్పారు. ప్రగతి భవన్‌లో 150 పడకగదులు, బంగారు మరుగుదొడ్లు ఉన్నాయంటూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో ఎంత వాస్తవం ఉందో, తాజాగా చేసిన ఆరోపణల్లోనూ అంతే నిజం ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆరు హామీలు అమలయ్యాయని ప్రజలను మభ్యపెట్టే ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో, రేవంత్‌రెడ్డి తాజా వ్యాఖ్యల్లోనూ అంతే నిజం ఉందని విమర్శించారు. 'మైసూరు బోండాలో ఎంత మైసూరు ఉంటుందో.. రేవంత్‌రెడ్డి మాటల్లో అంతే నిజం ఉంది' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# సంక్షేమం–అభివృద్ధి సమన్వయంతో ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 6,39,31,602 ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు చేశారని, తద్వారా రూ.343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు. రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ పథకం కింద 2,45,233 మంది లబ్ధిదారులకు 18,69,122 సిలిండర్లు అందించామని, ప్రభుత్వం రూ.93.45 కోట్ల సబ్సిడీ భరించిందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 2,49,454 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకోసం రూ.257.22 కోట్ల సబ్సిడీ ఇచ్చామన్నారు. రైతు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ఖమ్మం జిల్లాలో 3,41,913 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.427.96 కోట్లు అందించామని, 1,31,760 మంది రైతులకు పంట రుణమాఫీ చేసి రూ.912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. రైతు బీమా ద్వారా 7,619 రైతు కుటుంబాలకు రూ.380.95 కోట్ల సాయం అందించామన్నారు. 44,568 మంది రైతుల నుంచి 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసి రూ.681.49 కోట్లు చెల్లించామని చెప్పారు. యాసంగి 2025–26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్ కాలువ ద్వారా 1,38,790 ఎకరాలకు కొత్త ఆయకట్టు కల్పించే చర్యలు చేపట్టామని అన్నారు. మున్నేరు–పాలేరు లింక్ కాలువకు రూ.107.651 కోట్లు, జవహర్ ఎత్తిపోతల పథకానికి రూ.630.30 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా 2,412 ఎకరాలకు నీరు అందించేందుకు నిర్వహించిన ప్రయోగాత్మక పరుగు విజయవంతమైందని తెలిపారు. ఖమ్మం నగరాన్ని మున్నేరు వరదల నుంచి రక్షించేందుకు రూ.525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో జిల్లాలో 126 ఉపకేంద్రాలు ఉండగా, మరో 41 ఉపకేంద్రాలకు అనుమతులు మంజూరయ్యాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం నగరంలో రూ.6.5 కోట్లతో తొలి అంతర్గత విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని అన్నారు. రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'పొలంబాట' కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అత్యవసర సేవల కోసం ఆరు విద్యుత్ అంబులెన్స్‌లు 24 గంటలూ అందుబాటులో ఉన్నాయని వివరించారు. 2030 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం సాధించడమే లక్ష్యమని చెప్పారు. మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు. 4,008 మహిళా సంఘాలకు రూ.394.80 కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాలు, 555 సంఘాలకు రూ.16.36 కోట్ల స్త్రీనిధి రుణాలు, 52,059 సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని తెలిపారు. మధిర నియోజకవర్గంలో తొలి దశలో రూ.2 కోట్లతో 125 ఇందిరా మహిళా డెయిరీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా 67,976 మంది విద్యార్థులకు యూనిఫారాల కుట్టింపు, పంపిణీ చేపట్టామని చెప్పారు. జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, 11,427 ఇళ్లను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. లబ్ధిదారులకు రూ.491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామని, రెండో దశలో ఇప్పటివరకు 251 ఇళ్లకు మంజూరు ఇచ్చామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని, బడిబాట కార్యక్రమం ద్వారా ఖమ్మం జిల్లాలో 66,882 మంది విద్యార్థులను చేర్పించామని పేర్కొన్నారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, పనితీరు గ్రేడింగ్ సూచీలో ఐదో స్థానం సాధించిందని తెలిపారు. ఆరోగ్య తెలంగాణ దిశగా వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఐదు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, తొమ్మిది బస్తీ దవాఖానాలు, 63 ఉపకేంద్రాలు, 161 ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల అత్యవసర చికిత్స భవనం పూర్తి చేశామని తెలిపారు. వైరా, కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రులు, తిరుమలాయపాలెం ఆసుపత్రి విస్తరణ, ముదిగొండ, ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశ్రమలు, క్రీడా సదుపాయాలపై దృష్టి సారించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## హైదరాబాద్‌లో హార్వర్డ్ కోర్సులు

(మొదటి పేజీ తరువాయి)

బిలిమోరియా, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, చార్టర్డ్ అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ స్కూల్స్ సీఈవో ఫ్లోరా హామిల్టన్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్, యూకేకు చెందిన వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. తెలంగాణ విద్యా వ్యవస్థ, పరిశ్రమలు, భవిష్యత్తు పెట్టుబడుల పై సీఎం ఈ సమావేశంలో పలు కీలక విషయాలు వెల్లడించా రు. విశ్వవిద్యాలయాల అవసరాలకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లూ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎంఐటీ, పర్డ్యూ వంటి పలు ఐవీ లీగ్ యూనివర్సిటీలు హైద రాబాద్‌లో ఆఫ్ షోర్ క్యాంప్‌సలను ఏర్పాటు చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు చెప్పారు. యూకే బిజినెస్ స్కూల్స్ తెలంగా ణలో ఏర్పాటైతే ప్రపంచ స్థాయి కార్పొరేట్ వ్యాపార సంస్థలు రాష్ట్రం వైపు చూస్తాయని.. అదే సమయంలో ఇక్కడి విద్యార్థు లు, అధ్యాపకులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు అందు బాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విద్యార్థుల్లో విదేశీ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కృ షి చేస్తోందన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్‌ను తీర్చిదిద్దుతున్నామని.. దాంతో భావితరాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. డిసెంబరులో అక్కడ నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' కు రావాలంటూ యూకే బృందానికి ఆహ్వానం పలికారు. ప్రపంచస్థాయి వర్సిటీలు, ఫార్చ్యూన్ 500 కంపెనీలను రాష్ట్రా నికి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం తెలిపారు.

## 2004 వరకు కేసీఆర్‌కు ఎకరా భూమి లేదు

(మొదటి పేజీ తరువాయి)

రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నాయంటే పేదలు, దళితుల అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లనే సాధ్యమైందని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాల పునాదు ల మీద రూ.లక్ష కోట్ల ఆస్తులను కల్వకుంట్ల కుటుంబం అక్రమంగా సంపాదించిందన్నారు. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని బొంకుతున్న కేటీఆర్.. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో వాటిని ఎందుకు చూపలేదు... అంటే ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారా..? ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి 9 జిల్లాల్లో, 24 మండలాల్లో, 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉందని, ఇదంతా ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం శాసనసభలో ప్రశ్నించారని... ఇదే కాకుండా బినామీల పేరుతోనూ వందల ఎకరాలు దోచుకున్నారని, రాష్ట్రాన్ని దోపిడీ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరుతో ఎర్రవల్లి, జన్వాడ, మర్కూక్, వెంకటాపూర్ పరిధిలో 123.19 ఎకరాలు ఉంద న్నారు. అయితే 2009 ఎన్నికల సమయంలో కేటీఆర్ ఇచ్చిన అఫిడవిట్‌లో మాత్రం రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట్ మండలం దేవరయాంజల్ సర్వే నంబరు 437లో ఎకరం వ్యవసాయ భూమి మాత్రమే ఉందని, దాని విలువ రూ.50 లక్షలుగా చూపారని మంత్రి తెలిపారు. కాగా కేటీఆర్ భార్య పేరుతో వ్యవసాయేతర భూమి అల్వాల్ పాకల్‌కుంట సర్వే నంబరు 569,676 పరిధిలో 660 గజాలు ఉందని, దాని విలువ రూ.67.20 లక్షలుగా చూపారన్నారు.. మల్కాజ్‌గిరి సర్వే నంబరు 171లో 534 చదరపు గజాల ప్లాట్, దాని విలువ రూ.32.04 లక్షలని, మొయినాబాద్ సర్వే నంబర్లు 94,99,100,101,102 పరిధిలో 400 చదరపు గజాలు ఉందని ఆయన పేర్కొన్నారు. కొండాపూర్‌లో ఉన్న శ్రీనిలయ నెస్ట్ అపార్ట్‌మెంట్‌లో మూడు ఫ్లాట్లు (101,348,35) ఉన్నా యని, వాటి విలువ రూ.90 లక్షలుగా పేర్కొన్నారని, అలాగే వివిధ ప్రాంతాల్లో 123 ఎకరాలు ఎలా వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. తాతల కాలం నుంచి భూస్వాములం, దొరలమని చెబుతున్న కేటీఆర్.. 2009 అఫిడవిట్‌లో వారికి ఉన్న ఈ భూముల వివరాలు ఎందుకు చూపలేదని ప్రశ్నించా రు. కాగా హనుమకొండ కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించి న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం హైదరాబాద్‌కు దీటుగా ఉమ్మడి వరంగల్ జిల్లా, ట్రైసిటీ అభివృద్ధి చేస్తోందన్నారు. గ్రేటర్ వరంగల్ జిల్లా లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని మంత్రి ప్రకటించారు. నగరంలో తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి రూ.551 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతులు తలెత్తుకుని తిరిగేలా ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటంపై నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన వ్యాఖ్యలను మంత్రి గుర్తుచేశారు. అమాయకమైన పెళ్లికూతురికి గడసరి అబ్బాయితో కాపురం కష్టమేనంటూ నెహ్రూ చమత్కరించారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే మార్గదర్శక రాష్ట్రంగా ఎదుగుతోందని అన్నారు. రైతులు తలెత్తుకుని తిరిగేలా ప్రజా పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి కార్యక్రమాలతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని తుమ్మల అన్నారు. రైతుల తలరాత మార్చేలా పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసీ, గిరిజన రైతులకు పామాయిల్ సాగు ద్వారా ఆర్థికంగా మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివాసీ, గిరిజనుల జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో జాతీయ రహదారుల నిర్మాణంతో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని మంత్రి తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జాతీయ రహదారులు, రైల్వే అనుసంధానం, విమానాశ్రయం ఏర్పాటుపై కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా వసతి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు.



# రంగారెడ్డి



## శంషాబాద్‌లో రూ.330 లక్షల నిధులతో రహదారి పనులకు శంకుస్థాపన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
ఇంద్రనగర్ దొడ్డి నుంచి కవ్వగూడ వరకు నూతనంగా నిర్మించనున్న పీడబ్ల్యూడీ రహదారి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ నిధులు రూ.330 లక్షలతో ఈ రహదారి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల రవాణా కష్టాలు తీరడంతో పాటు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్.. చెత్తతో ముప్పు.. వెంటనే కంచె ఏర్పాటు చేయాలి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :



ఆదర్శ కాలనీలోని 60 అడుగుల రోడ్డు పక్కన చెత్తను కవర్లలో వేసి పడేస్తుండటంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. చెత్త తినేందుకు వచ్చిన మేకలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాల్లో చెత్త వేయకుండా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు, చెత్తను క్రమం తప్పకుండా తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు, మూగజీవాల భద్రత దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ గణపతి వేడుకల్లో అలరించిన సంగీత విభావరి

### - భక్తి గీతాలు ఆలపించిన సినీ నేపథ్య గాయకులు

### - మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య సెప్టెంబర్ 17:
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను అలరించారు.అంతకుముందు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గణపతి మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడారు. ఓవైపు భక్తి గీతాలు మరోవైపు భజన పాటలతో రామ్ మందిర్ ప్రాంతం మార్మోగింది. గురువారం తెల్లవారుజాము వరకు ఈ సంగీత విభావరి కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయా రెడ్డి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా టిజిఈజెఏసి కార్యాచరణ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17(వార్త వేదిక సూర్య)
నేడు టిజిఈజెఏసి నాంపల్లి కార్యాలయంలోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈజెఏసి) చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఉద్యోగులకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు, సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిజిఈజెఏసి జాయింట్ సెక్రెటరీ టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) పాల్గొని మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, పరిపాలనా అంశాలపై జేఏసీ తరపున సమిష్టిగా ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాల మధ్య సమన్వయం, ఐక్యత అవసరమని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

## సింగపూర్ స్టడీ టూర్‌కు దేవరకద్ర ఎంఈఓ బలరాం

### అంతర్జాతీయ స్థాయి బోధనా విధానాలపై అధ్యయనం చేయనున్న విద్యాశాఖ అధికారి విజయకుమారి,

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య ):
తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగపూర్ అంతర్జాతీయ స్టడీ టూర్‌కు దేవరకద్ర మండల విద్యాధికారి (ఎంఈఓ) పి. బలరాం ఎంపికయ్యారు. విద్యా రంగంలో అమలు చేస్తున్న ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, పాఠశాలల నిర్వహణ విధానాలపై అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం చేసేందుకు ఈ పర్యటనను చేపట్టారు. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 10 మంది విద్యాశాఖ అధికారులను ఎంపిక చేయగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి డీఈఓ విజయకుమారి, దేవరకద్ర ఎంఈఓ పి. బలరాంకు అవకాశం లభించింది. ఈ నెల 19 నుంచి 26వ తేదీ వరకు సింగపూర్‌లో జరిగే అధ్యయన పర్యటనలో బలరాం పాల్గొని అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులను పరిశీలించనున్నారు. ఇదే పర్యటనకు రాష్ట్రవ్యాప్తంగా 29 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా, దేవరకద్ర మండలం నుంచి నార్లోనికుంట ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు నోమేశ్వర్‌రెడ్డి, దేవరకద్ర ఉర్దూ మీడియం పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (బయోసైన్స్) నఫీస్ ఉన్నీసా బేగం ఎంపికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి డీఈఓ విజయకుమారి, ఎంఈఓ బలరాం, ఉపాధ్యాయులు నోమేశ్వర్‌రెడ్డి, నఫీస్ ఉన్నీసా బేగం సింగపూర్ స్టడీ టూర్‌లో పాల్గొననున్నారు. దేవరకద్ర మండలం నుంచి ఎంఈఓతో పాటు ఇద్దరు ఉపాధ్యాయులు అంతర్జాతీయ అధ్యయన పర్యటనకు ఎంపిక కావడం విద్యాశాఖ వర్గాల్లో ఆసక్తిని కలిగించింది.

# రాంబాగ్ పాఠశాలలో విద్యా కార్యక్రమాలపై జిల్లా విద్యాశాఖ అధికారి పరిశీలన

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ మండలంలోని ఎంపీపీఎస్ రాంబాగ్ పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి శంకర, రాథోడ్ సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం ఐదో తరగతి విద్యార్థుల ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సమాధా నాలను తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భూపాల్‌నగర్‌లోని జీపీఎస్ పాఠశాలను సందర్శించి ఐదో తరగతి ఇంగ్లీష్ తరగతి బోధనను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధచూపాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, అరవింద్‌రెడ్డి, చంద్రకళ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



### - వివేకానంద సెంటర్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ

### -- అమరవీరులకు ఘన నివాళి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లోని వివేకానంద సెంటర్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులతో కలిసి కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం పోరాడిన మహనీయులు, వీర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల కోసం నాటి ఉద్యమకారులు చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.నిరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక ఘట్టమని అన్నారు. నాటి వీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. భారత్ మాతాకీ జై, వందే మాతరం నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అన్నపురెడ్డి భీమార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఎస్. శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, ఎస్. స్వామి, గణేష్, సందీప్, ప్రవీణ్, ముఖేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# డిజెఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర నరసింహ

### - అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలకు మంత్రి కి ఆహ్వానం

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 17:
దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు .గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహాసభల లక్ష్యాలు, నిర్వహణ, డిమాండ్లను మంత్రికి వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అభయహస్తం కింద



రూ.12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ.15 వేలు అందించాలని కోరారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో పాటు ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు ఉన్నారు.

# మంథనిలో ప్రజా పాలనా దినోత్సవ వేడుకలు

### మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -17 ( వార్త వేదిక సూర్య )
తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రజల భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, రాబోయే ఒక సంవత్సరంలో ఆదర్శ




మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, మంథని పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని చైర్మన్ తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, పెంటరి రాజు, వేముల లక్ష్మి, ఎల్లెంకి వంశీధర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -17 ( వార్త వేదిక సూర్య )
మంథని పట్టణంలోని ప్రభుత్వ సామజిక వైద్యశాలను మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తో కలసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రధానంగా పేద,మధ్యతరగతి, సామాన్య ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు పెంటరి రాజు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
వినాయక నిమజ్జన కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ పరిధిలోని పత్తికుంట వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు.నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భక్తులకు ఎదురయ్యే సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పత్తికుంట, పల్లెచెరువు ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారి, భద్రత తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## బుద్వేల్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రాఘవేందర్ చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రాఘవేందర్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విశ్వకర్మ సమాజ సేవలు, వారి కృషిని గుర్తు చేసుకుంటూ వేడుకలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్, రంగారెడ్డి బీజేపీ కౌన్సిల్ సభ్యుడు బండారి బాలకృష్ణ, సాయికుమార్, మల్లేష్ చారి, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

### మంథని పట్టణ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయం

మంథని, సెప్టెంబర్ -17 ( వార్త వేదిక సూర్య )
మంథని పట్టణ అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబు ధ్యేయమని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తెలిపారు. మంథని పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో నష్టపోతున్న వారిని సంప్రదించి పనులు ముందుకు తీసుకెళ్లాలని తమకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారని వారు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా పక్షపాత వైఖరి అవలంబించవద్దని మంత్రి శ్రీధర్ బాబు సూచించినట్లు, మూల మలుపుల వద్ద అలాగే నాలుగు రోడ్లు కలిసే ప్రాంతం విస్తారంగా ఉండాలని ప్రణాళికలను రూపొందించినట్లు వారు వివరించారు. గతంలో రోడ్లు చిన్నగా ఉండడంతో రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం మూలంగా అనేక ప్రమాదాలు జరిగేవి. ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ పనుల్లో అవసరం అయిన చోట్ల నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు, స్థానికులు మహావాది విజయ్ కుమార్, రంగి అమర్నాథ్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు వాలీబాల్, కబడ్డీ, ఖోఖోలో ప్రతిభ చాటేందుకు విద్యార్థులకు అవకాశం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ మండల పరిధిలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్‌తో పాటు సెలక్షన్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్, వ్యాయామ ఉపాధ్యాయులు గాంగ్య నాయక్, బాలస్వామి రెడ్డి, రంగారెడ్డి, పీడీ జ్యోతి తెలిపారు. ఈ పోటీలు సెప్టెంబర్ 19న శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.అండర్--14 బాలబాలికలు 01-జనవరి -2013 లేదా ఆ తర్వాత జన్మించినవారై ఉండాలి. అండర్--17 బాలబాలికలు 01 జనవరి 2011 లేదా ఆ తర్వాత జన్మించినవారై ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు పోటీలు జరిగే ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు.

## ప్రజాపాలనకు ప్రతీకగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపి జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సమగ్ర ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, తెలంగాణ గొర్రెలు--మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):
జడ్చర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రాజాపూర్ మండలం కొర్రతండా గ్రామపంచాయతీలో సర్పంచ్ కొర్ర జ్యోతి హతీరామ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర హన్య నాయక్, ఉప సర్పంచ్ చందర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అర్చన, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, తండా పెద్దలు, యువకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు.. తెలంగాణ విమోచన దినోత్సవం..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండ ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కొండ ప్రశాంత్‌రెడ్డి, బీజేపీ దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, యజ్ఞభూపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవన్నసాగర్, ఉమా రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 120
శుక్రవారం
18 సెప్టెంబర్ 2026

# కాటేదాన్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ**

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటేదాన్ పరిధిలోని మై ఫీల్ హోటల్ ప్రాంగణంలో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, స్వేచ్ఛకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో, వారి సూచనలతో నియోజకవర్గంతో పాటు కాటేదాన్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను స్మరించుకుంటూ పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాము యాదవ్, మైసిరెడ్డి, రాజేష్ యాదవ్, ప్రవీణ్, బాలరాజు యాదవ్, సంతోష్ గౌడ్, చికెన్ రాజు, రామస్వామి, రాజు, సునీల్, వెంకటరమణ, భాస్కర్, క్రాంతి, మల్లేష్, అనిల్, పద్మ, పుష్ప, శ్రీకాంత్ యాదవ్, రిష తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ





## జాతీయ జెండాను ఎగరవేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్

మంథని, సెప్టెంబర్ -17 ( వార్త వేదిక సూర్య )
మంథని నియోజకవర్గ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద జాతీయ జెండా ఎగరవేసి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము లో జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం గుంజపడుగులో స్వతంత్ర సమరయోధుల అమరవీరుల స్మారక స్థూపానికి ఘనంగా నివాళులర్పించిన మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మనలాంటివారు బహుజనులు ఎందరో పోరాటం చేసి చరిత్రలో నిలిచిన మన బహుజనుల పోరాట స్ఫూర్తిగానే ఏర్పడిందని అన్నారు. ఆ మహనీయుల త్యాగాల ఫలితమే నిజాం నిరంకుశ పాలన అంతమై ఈనాడు సెప్టెంబర్ 17 అని, ఈ సందర్భంగా మహనీయులను గుర్తు చేసుకుంటూ ఆ మహనీయులకు నివాళ్లు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**బీజేపీ రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి**

మంథని, సెప్టెంబర్ -17 ( వార్త వేదిక సూర్య )
మంథని మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ...1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ నిజాం సంస్థానం పరిధిలో తెలంగాణ ప్రాంతం కొనసాగిందని, అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. అలాగే భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశాన్ని మరింత సుభిక్షంగా పరిపాలించాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మంథని మాత శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, కో-కన్వీనర్ నంపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, ఉపాధ్యక్షుడు రేపాక శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మాజీ పట్టణ అధ్యక్షుడు బుడిద తిరుపతి తదితర సీనియర్ నాయకులు, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, బోయిని నారాయణ, చిలివేరు సతీష్, నరమల్ల కృష్ణ, మణుగు కొమురయ్య, దొడ్డిపట్ల శంకర్, పార్వతి విష్ణు, అయింటి మల్లేశ్, కొరవేన సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం

**బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య) :
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ జెండాను బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందినటువంటి రోజు సెప్టెంబర్ 17 వ రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చి దేశ ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిజామాధీనంలో బందీలైన పరిస్థితి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో అప్పటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబ్ మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారత్ లో అంతర్భాగం చేసి ప్రజలకు విముక్తి కల్పించి స్వేచ్ఛ వాయువులను అందించారని అన్నారు. అందుకే తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించు కుని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు అడికే మహేందర్ ఆశీర్వచన దీపాన్ని వెలిగించారు.దేశ సేవలో నరేంద్ర మోదీ నిరంతరం శ్రమిస్తూ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## గణనాధుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలి

**బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17(వార్త వేదిక సూర్య)
గణనాధుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని తార్నాక డివిజన్ గోకుల్ నగర్ కెకె హ్యాపీ హోమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ.. 2028 లో తిరిగి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బాధ్యతలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## తెలంగాణ చరిత్రను స్మరించుకుంటూ జాతీయ పతాకావిష్కరణ

**మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17(వార్త వేదిక సూర్య)



తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారి నాయకత్వంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మోండా డివిజన్ పరిధిలోని ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ..జాతీయ జెండా ప్రతి భారతీయుడి గౌరవానికి, దేశ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడంతో పాటు తెలంగాణ చరిత్ర, విమోచన ఉద్యమంలో అమరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్త, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో వేడుకగా 'ప్రజాపాలన దినోత్సవం



**లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.**

**రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు.**

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్.**

బాలానగర్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య) :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాలానగర్ డివిజన్‌లో ఉత్సాహంగా సాగింది. సెప్టెంబర్ 17 'ప్రజాపాలన దినోత్సవం' పురస్కరించుకుని బాలానగర్ ప్రధాన రహదారిపై కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్-చార్జ్, ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వినాయకనగర్ రేషన్ షాప్ వద్ద ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి సులభంగా, వేగంగా అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, అక్రమాలకు తావులేకుండా సురక్షితమైన, ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఈ కార్డులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు: ఏఎస్ఓ కళ్యాణ్**

ఏఎస్ఓ కళ్యాణ్ కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. దీనిద్వారా అదనంగా 61.09 లక్షల మందికి ఆహార భద్రత లభించిందన్నారు. కొత్త కార్డుల మంజూరుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకుందని, తద్వారా మొత్తం 3.42 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి చేకూరనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధుమోహన్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎరుపుల మహేందర్, సదా గౌడ్, జల్లా శివ, బి.ఎస్.ఎస్. కుమార్, రేణుక, పద్మావతి, శ్వేత, ఊర్మిళ, సాయి భారతి, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ విజయ్ యాదవ్ జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 17(వార్త వేదిక సూర్య)
సోమాజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో గురువారం ఎల్లారెడ్డిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయ్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ విజయ్ యాదవ్ ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజయ్ యాదవ్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ, ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ మహిళ నాయకురాలు సరిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతీష్ తౌఫెల్, హరి, బాషా, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్

బాలానగర్, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య) :



కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ బ్రిడ్జి రహదారి వద్ద, మాధవి నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అదే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫతేనగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో కాంచి మహేందర్ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో మరింత కాలం దేశానికి సేవలందించాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే శక్తిని అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసీర్, బాలేష్, సురేష్, అశోక్, శివ, అరవింద్, రవి, రాధేశ్యామ్, ఉష, సునీత, లక్ష్మి, రఘు, వినీత్, కమల్, రాజు, బాలరాజ్, శ్రీనివాస్, గోపాల్, బన్నీ తదితర ఫతేనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరణం దాటి... మరో ఇద్దరికి కంటి చూపు

**గుడుగుంట్లపాలెం గ్రామస్థురాలు సోమమ్మ నేత్రదానం**

**ఆదర్శంగా నిలిచిన యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడి కుటుంబం**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )
ఒక ఆదర్శప్రాయమైన నిర్ణయం రెండు జీవితాల్లోని చీకట్లను తరుముతూ వెలుగులు నింపనుంది. కార్నియా అంధత్వంతో బాధపడే ఇద్దరికి కంటి చూపును ప్రసాదించనుంది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామానికి చెందిన యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి తల్లి సోమమ్మ మంగళవారం రాత్రి కార్డియాక్ అరెస్ట్ తో మరణించారు. పుట్టెడు దు:ఖంలోనూ ఆమె కుటుంబ సభ్యులు సోమమ్మ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఐ డొనేషన్ సెంటర్ ను సంప్రందించగా, అదే



రాత్రి వారు గుడుగుంట్లపాలెం గ్రామానికి చేరుకుని రెండు కంటి పొరలను సేకరించారు. కార్నియా అంధత్వంతో బాధపడే ఇద్దరికి వాటిని అందించి కంటి చూపును ప్రసాదించనున్నట్లు ఐ డొనేషన్ సెంటర్ ప్రతినిధి చిరునోముల చంద్రశేఖర్ తెలిపారు. చైతన్యవంతమైన నిర్ణయం తీసుకుని స్ఫూర్తిగా నిలిచిన బక్కా సోమమ్మ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా సోమమ్మకు ఇద్దరు కుమారులు, ఐదుగురు కూతుళ్లు. గుడుగుంట్లపాలెం గ్రామంలో నేత్రదానం చేసిన మొదటి వ్యక్తి సోమమ్మనే అవడం అభినందనీయం.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )
ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని 12 వ బెటాలియన్ (టి.జి.ఎస్.పి) అన్నేపర్తిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ బి. రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ బి. రామ కృష్ణ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రజాపాలన దినోత్సవం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధి కోసం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నర్సింగ్ వెంకన్న, కె. మహేందర్, టి. సురేష్ బాబు, డాక్టర్ షర్మిలా దేవి, నితిన్ గౌతమ్, ఏఓ దయాకర్ ,మినిస్టీరియల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రైతు రక్షణ ఉద్యమాలు చేపడతాం

**చరిత్రను వక్రీకరించొద్దు**

**ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తరమైన రైతాంగ సాయుధ పోరాటాన్ని మతముగంగు పులుముతూ బిజెపి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉర్దూ భాషను ప్రధాన భాషగా పెట్టిన నైజాం కు వ్యతిరేకంగా మాతృభాష తెలుగు ఉండాలని ప్రారంభమైన ఉద్యమం ఆంధ్ర మహాసభ ఏర్పడిందని అనంతరం భాష మారితే కాదు బతుకు మారాలంటే దున్ని వాడికి భూమి దక్కాలని



ఉద్యమం ఉవ్వెత్తుల లేసిందని అన్నారు. చాకలి ఐలమ్మ పంట దోపిడీ చేయడానికి వచ్చిన విసునూరు దొరలపై తిరుగుబాటు, దొడ్డి కొమరయ్య వీరమరణం రైతాంగ పోరాటం సాయుధ పోరాటంగా మారి 3000 గ్రామాలను గ్రామ రాజ్యాలుగా ప్రకటించుకుని పదివేల ఎకరాలను భూ పంపిణీ చేసుకుని వెట్టిచాకిరిని విముక్తి పొందిన చారిత్రక నేపథ్యం వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర అని అన్నారు. నాటి పోరాటంలో ఏమాత్రం పాత్రలేని బిజెపి అది నైజాం ముస్లింలపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. తమ వ్యాసాల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చిన ప్రముఖ కవి సోయాబుల్లాఖాన్ చేతులు నరికింది నైజాం అని గ్రామాల్లో దొరలు పటేల్ పట్వారి జమీందారులంతా వెట్టి చాకిరి చేయించుకొని మహిళలపై అత్యాచారాలు బట్టలిప్పించి బతుకమ్మాడించిన వారు హిందూ దొరలేనని అన్నారు. ఈ పోరాటం హిందూ ముస్లింల గొడవ కాదని వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి దక్కాలని పోరాడిన ఎందరో వీరులు మరణం చెందారని అన్నారు. వారి స్ఫూర్తితో నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విద్యుత్ సంస్కరణల బిల్లు, స్వేచ్ఛ వాణిజ్య వ్యాపార ఒప్పందం పేరుతో విదేశా వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలోకి దిగుమతి చేసుకొని రైతన్నలను దివాలా తీయించే విధానాలపై పోరాట కార్యాచరణ రూపొందించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఆ మహాసభల విజయవంతానికి రైతులు, కార్మికులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సభ ప్రారంభానికి ముందు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, ఆకిటి లింగమ్మ, గంజి నాగరాజు, ఎండి సర్దార్ అలీ, గంజి రాజేష్, కాసర్ల గౌతమ్ రెడ్డి, కడారి నరసింహ, రుద్రాక్ష శేఖర్, మన్నె శంకర్ బూర జానయ్య, శ్యాంసుందర్, సల్లోజు విష్ణుమూర్తి, జాన్ బి, అనురాధ, సిరాజుద్దీన్, బొమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీర వనితల స్ఫూర్తితో మహిళలు ఉద్యమాల్లోకి




## ఐద్వా 'స్ఫూర్తి యాత్ర'లో మల్లు లక్ష్మి పిలుపు

## తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించొద్దని డిమాండ్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక భూమిక పోషించిన వీర వనితల స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధన కోసం ఉద్యమాల్లోకి రావాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఐద్వా చేపట్టిన 'వీర వనితల స్ఫూర్తి యాత్ర' గురువారం నల్లగొండకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

భూమి.. భుక్తి.. విముక్తి కోసం పోరాటం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన మహత్తర పోరాటమని మల్లు లక్ష్మి పేర్కొన్నారు. ఈ పోరాటంలో పురుషులతోపాటు మహిళలు కూడా కీలకంగా పాల్గొన్నారని తెలిపారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీర వనితలు పోరాటానికి ప్రతీకలుగా నిలిచారని అన్నారు. పోరాట ఫలితంగా 10 లక్షలా ఎకరాల భూమి పేదలకు దక్కిందని,4 వేలా మంది అమరులయ్యారని, 3000 గ్రామాల్లో ప్రజా పాలన ఏర్పడిందని ఆమె వివరించారు. అప్పు పత్రాల రద్దు, వెట్టిచాకిరీ నిర్మూలన, రక్షిత కౌలుదారీ హక్కుల సాధన వంటి మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు.

చరిత్రను వక్రీకరించొద్దు

తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ--ముస్లిం ఘర్షణగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మల్లు లక్ష్మి ఆరోపించారు. అది మతాల మధ్య జరిగిన పోరాటం కాదని, నిజాం నిరంకుశత్వం, భూస్వామ్య దౌర్జన్యాలు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటమని పేర్కొన్నారు. మగ్దూం మొహియుద్దీన్, బందగీ, షోయబుల్లా ఖాన్ వంటి ముస్లిం వ్యక్తులు కూడా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. పోరాటంలో మహిళల పాత్రను, వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేయడమే స్ఫూర్తి యాత్ర ఉద్దేశమని తెలిపారు. ఐలమ్మ స్వగ్రామమైన పాలకుర్తి నుంచి యాత్రను ప్రారంభించి వివిధ ప్రాంతాల్లో విద్యార్థులు, యువత, మహిళలకు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వివరిస్తున్నామని చెప్పారు.

వీర వనితల స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా చైతన్యం

ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వీరవనితల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడమే లక్ష్యంగా సెప్టెంబర్ 11 నుంచి 20 వరకు 'వీర వనితల స్ఫూర్తి యాత్ర' నిర్వహిస్తున్నట్లు ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి 17 వరకు జీప్ యాత్ర నిర్వహించినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం

నాటి నిజాం పాలనలో భూస్వాములైన దొరల వద్ద వేలాది ఎకరాల భూములు కేంద్రీకృతమై ఉండేవని అరుణజ్యోతి తెలిపారు. ప్రజలు దొరల పొలాల్లో కట్టుబానిసలుగా పనిచేస్తూ తమ సొంత భూముల్లో సాగు చేసుకునే అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కనీసం తిండికి కూడా నోచుకోని దయనీయ పరిస్థితులు ఉండేవని, బానిసత్వంలో తరతరాలుగా మహిళలు మగ్గిన ఘటనలు చరిత్రలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఇలాంటి వెట్టిచాకిరీ, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మహిళలు కూడా పురుషులతో సమానంగా పోరాటంలో పాల్గొన్నారని అన్నారు. కమలమ్మ, రాములమ్మ, నరసమ్మ, సోమ్లా నాయక్ తదితరులు ఉద్యమంలో కీలకంగా నిలిచారని తెలిపారు.

ప్రెస్‌మీట్‌లో , రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత, జిల్లా అధ్యక్షురాలు పాలబోయిన వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సహాయ కార్యదర్శి కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శులు గోవర్ధన, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ లో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కు ఉన్న ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేస్తూ, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ లో బి.ఆర్.ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఘనంగా వేడుకలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక కీలకమైన రోజు అని, ఈ రోజున హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై దేశ సమైక్యతలో భాగమైందని వారు పేర్కొన్నారు. ఆ చారిత్రక పరిణామానికి దారితీసిన ప్రజా ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో కలిసిమెలిసి ఉండటమే జాతీయ సమైక్యతకు నిజమైన ప్రతీక అన్నారు.



ఈ కార్యక్రమంలో.. మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ,బక్క పిచ్చయ్య అభిమన్యు శ్రీనివాస్,కంచన పల్లి రవీందర్ రావు, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ తిప్పర్తి నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు, అయిత గోని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా, బొజ్జ వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి,కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి మెరుగు గోపి, జమాల్ ఖాద్రి,పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి,మిర్యాల యాదగిరి పొనుగోటి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం చేసిన నిందితుడికి 23 ఏళ్ల జైలు, యావజ్జీవ కారాగార శిక్ష

**గతంలో ఇదే బాలికపై అత్యాచారం కేసులో 51 ఏళ్ల జైలు శిక్ష..**

**బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ బాలికను అపహరించి అత్యాచారం**

**నిందితుడికి కఠిన శిక్ష పడేలా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు తిప్పర్తి మండలానికి చెందిన షేక్ అలియాస్ మహమ్మద్ ఖయ్యూంకు నల్గొండలోని అత్యాచారం, పోక్సో కేసుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు ఖయ్యూం గతంలో ఇదే మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడిన ఘటనపై తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో సి.ఆర్.నం.242/2021, ఎస్.సి.పోక్సో.నం.94/2022 గా కేసు నమోదు చేశారు. ఈ కేసులో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడి నేరం రుజువు కావడంతో న్యాయస్థానం పలు సెక్షన్ ల ప్రకారం 51 సంవత్సరాల కారాగార శిక్షతో పాటు జరిమానా విధించింది. అయినప్పటికీ, నిందితుడు బెయిల్‌పై బయటకు వచ్చిన అనంతరం కూడా అదే మైనర్ బాలికను మరోసారి అపహరించి, ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై నల్గొండ-×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో నల్గొండలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఫర్ రేప్ అండ్ పోక్సో యాక్ట్ కేసెస్ నిందితుడిని పలు సెక్షన్ల కింద దోషిగా నిర్ధారించింది. ఐ.పి.సి సెక్షన్ 344 కింద నేరం రుజువు కాకపోవడంతో ఆ అభియోగం నుంచి నిందితుడిని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. పోక్సో యాక్ట్ లోని సెక్షన్ 42 ప్రకారం ఐపిసి సెక్షన్ 376(2)(ఎన్) కంటే పోక్సో యాక్ట్ లోని సెక్షన్ 5 ఆర్/డబ్ల్యూ 6 కింద విధించే శిక్ష అధికంగా ఉండటంతో, నిందితుడికి పోక్సో యాక్ట్ కింద శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడికి విధించిన శిక్షలు . సెక్షన్ 366 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా. పోక్సో సెక్షన్ 5 (జె)(ఐఐ) ఆర్/డబ్ల్యూ 6 కింద 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా, ఎస్సీ/ఎస్టీ (పి. ఓ. ఏ) యాక్ట్ సెక్షన్ 3(2)(వి) కింద యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలులో ఉంటాయని న్యాయస్థానం ఆదేశించిందని ఎస్పీ తెలిపారు. మొత్తం రూ.3,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడికి కఠిన శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్. సంపత్, నల్గొండ ఎస్.డి.పి.ఓ వి. నర్సింహారెడ్డి, ప్రస్తుత డిఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ ఆది రెడ్డి, ఎస్.హెచ్.ఓ డి. సైదా బాబు, కేసు కోర్టు ప్రాసెస్‌లో సహకరించిన డి.సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుమన్, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్, సమర్థవంతంగా వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. మైనర్ బాలికలు, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, సమర్థవంతంగా దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్ష పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

గట్టుప్పల.సెప్టెంబర్ 17.వార్త వేదిక సూర్య:

నారాయణపురం మండలం లోని పుట్టపక గ్రామంలో ఆసరా ఫౌండేషన్ నాప సంస్థల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆసరా ఫౌండేషన్ చెర్మెన్ బొల్లా శివ శంకర్ గురువారం ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకు కుట్టుమిషన్ ఉపాధి ఎంతో ఉపయోగపడుతుందని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉపాధి రంగం లో మహిళలు ముందుండాలని ఆసరా ఫౌండేషన్ సహకరిస్తోందని తెలిపారు

ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి చిలువేరు పురుషోత్తం, అఖిల భారత పద్మశాలి సంఘం. ప్రధాన కార్యదర్శి చిలువేరు సునీత,సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ ,కొలను సుజాత గోవర్ధన్,మహిళలు తదితరులు పాల్గొన్నారు



# నాగర్‌కర్నూల్




## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**50 కంపెనీలతో ఈ నెల 27. న తంగేడుపల్లి లో మెగా జాబ్ మేళా**

గట్టుప్పల. సెప్టెంబర్.17.వార్త వేదిక సూర్య:

ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 న నిర్వహించే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆసరా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.మండల కేంద్రం లో ఎస్ఐ.సంపత్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించారు.

యువత కోసం ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో 50 ప్రముఖ కంపెనీలతో ఈ నెల 27న చౌటుప్పల్ మండలం లోని తంగడపల్లి లో జిల్లా పరిషత్ పాఠశాలలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆసరా ఫౌండేషన్ చెర్మెన్ బొల్లా శివ శంకర్ తెల్లవారు. నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్.వార్డు సభ్యులు కర్నాటి వెంకటేష్.పున్న ఆనంద్. ఆసరా ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ అబ్బస్, చేరుపల్లి రమేష్,తిగుల్లా దినేష్. ఇంగిలి శ్రీకాంత్.పగిల్లా సాయి తదితరులు పాల్గొన్నారు

## కోదాడ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

కోదాడ, సెప్టెంబరు 17 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ ఏరియా ఆసుపత్రిలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను స్మరించుకున్నారు. అనంతరం వైద్యులు, ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బృందావనపురం పాఠశాలలో మొక్కల పంపిణీ

కోదాడ,నడిగూడెం, సెప్టెంబరు 17 (వార్త వేదిక సూర్య):




బృందావనపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ా×ఖీజు ఔ౯ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు పాస్టర్ వెంకట బాలసుబ్రమణ్యం మొక్కల ఆవశ్యకత, వాటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమ్మంపాటి సరిత చైతన్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. గ్రామంలో LIFE ఔ౯ చారిటబుల్ ట్రస్ట్ తొలి కార్యక్రమంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మొక్కల పంపిణీ చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొంటూ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులను ప్రజాప్రతినిధులను చేసిన కేసీఆర్

**- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం.. భారీ ర్యాలీలు**

**- బిఆర్ఎస్ నాంపల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సభావాత్ సర్దార్ నాయక్**

నాంపల్లి సెప్టెంబర్ 17(వార్త వేదిక సూర్య)



తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించడం తో పాటు, వారిని ప్రజాప్రతినిధులుగా చేసిన ఘనత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని బిఆర్ఎస్ నాంపల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సభావాత్ సర్దార్ నాయక్, వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ఉషారాణి శ్రీనివాస్ అన్నారు. గిరిజనులకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించి కేసీఆర్ నిలిచారని కొనియాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్టీలకు ఉన్న 6 శాతం రిజర్వేషన్లను 10 శాతానికి పెంచి, గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో పెద్దపీట వేసినందుకు గిరిజన సమాజమంతా కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపుమేరకు మండలంలోని జాన్ తండాతో పాటు అన్ని తండాల్లో గిరిజనులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సన్మానించారు. అనంతరం గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన ప్రజలతో కలిసి భారీ ర్యాలీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన నాయకులు, వార్డు సభ్యులు, మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఓ. శివ ప్రసాద్, డీఎస్పీ కే. శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

గట్టుప్పల.సెప్టెంబర్17.వార్త వేదిక సూర్య

తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా గట్టుప్పల్ మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ వలుగొండ హిమ బిందు తహశీల్దార్ కార్యాలయంలో రాములు పోలీసు కార్యాలయంలో ఎస్ఐ సంపత్ పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ,ఏ ఎస్పై ముత్యం రెడ్డి,సీనియర్ అసిస్టెంట్,తాటి శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్ బి. శశిధర్ సర్పంచ్ నామని జగన్నాథం,ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి భరత్, వార్డు సభ్యులు కర్నాటి వెంకటేశం,పున్న రూప కిషోర్, ఆనంద్,శివ,భవాండ్ల శ్రీనివాస్,మొద్దు గణేష,లేడే యాదయ్య,తదితరులు పాల్గొన్నారు

## మృతిడి కుటుంబనికి మాజీ జడ్పీటిసి ఆర్థిక సహాయం

గట్టుప్పల.సెప్టెంబర్ 17.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం పెద్దగాని సత్తయ్య అనారోగ్యం మరణించారు. విషయం తెలుసుకున్న చండూర్ మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం వారి కుటుంబానికి పరామర్శించి 10,000 రూపాయల ను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్, వార్డు సభ్యులు కర్నాటి వెంకటేశం, బావండ్ల శ్రీనివాస్, పున్న ఆనంద్,బిఆర్ఎస్ నాయకులు గంజి కృష్ణయ్య,తిరందాసు ఆనంద్, దోర్నాల అమరేందర్, పెదగాని శ్రీను, నీల నర్సింహా,కర్నాటి యాదగిరి, వేల్పుల రాజు,చెరుపల్లి నగేష్,మాధగాని సందీప్, పెదగాని బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయాలను మానుకోవాలి

**- సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావట్ సుమన్**

కోదాద : సెప్టెంబర్ 17, వార్త వేదిక సూర్య

హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన హామీలు, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావట్ సుమన్ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఉన్న సిమెంట్ పరిశ్రమల్లో స్థానికులకు కల్పించిన ఉద్యోగాల వివరాలు, సీఎస్ఆర్, మినరల్ ఫండ్ వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన డేటా విడుదల చేయాలని కోరారు. గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంతమందికి ఉద్యోగాలు లభించాయో వివరాలు వెల్లడించాలని, ప్రస్తుతం కోదాడలో నిర్వహిస్తున్న జాబ్ మేళా ఫలితాలను కూడా పారదర్శకంగా ప్రకటించాలని సుమన్ డిమాండ్ చేశారు. స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన అన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండలోని ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య సమాజ్ అధ్యక్షుడు బోయపల్లి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అప్పటి ఉప ప్రధాని, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. తెలంగాణ ప్రాంతానికి విమోచనం కల్పించి, హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, సమర్థవంతమైన చర్యల ఫలితంగానే దేశ సమైక్యత మరింత బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి షాపల్లి రవిప్రసాద్‌రావు, శంకరయ్య, రామ్మోహన్, జయప్రద, ఎల్లయ్య, భాస్కరరావు, లక్ష్మీనర్సు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ సహకార సంఘం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు

గట్టుప్పల.సెప్టెంబర్17.వార్త వేదిక సూర్య1:

తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా చండూర్ మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంఘం కార్యాలయం వద్ద చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు జాతీయ జెండా ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో ,బోడా ఆంజనేయులు, మొగుదల దశరథ, గిరి సత్తయ్య, అచ్చెన శ్రీనివాస్, బనవత్ ఘంశిరం,సీఈఓ అమరెందర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు

## పాలకవీడు మండల సీనియర్ సిటిజన్స్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కోదాడ, సెప్టెంబరు 17 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సంఘం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బైరెడ్డి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులుగా సరోజ, శ్రీరాములు వల్లపు రెడ్డి, ఒంటెద్దు, ప్రధాన కార్యదర్శిగా గరుడ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా నల్లపు వెంకటేశ్వర్లు, సెక్రటరీగా బ్లాక్ అండ్ రామారావు, కోశాధికారిగా బండారు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా గుండా బిక్షపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మామ పందిరి కృష్ణారెడ్డి, సోమల నాయక్, మాతంగి దైవ భిక్షం, ఆకా పాపయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నికకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన కొండ బిక్షపతి, బైరెడ్డి రాఘవరెడ్డిలకు సూర్యాపేట జిల్లా ఆల్ సీనియర్ సిటిజన్స్ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 120
శుక్రవారం
18 సెప్టెంబర్ 2026

## నాంపల్లి తహసీల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జండా ఆవిష్కరణ

**నాంపల్లి, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

నల్గొండ జిల్లా నాంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి మండల తహసీల్దార్ గారి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఉన్న మహనీయులు మరియు భారతాంబ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాంపల్లి మండల తహసీల్దార్ అంబాటి ఆంజనేయులు కార్యాలయ అధికారులు, డిప్యూటీ తహసీల్దార్, కార్యాలయ సూపరింటెండెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (=×), విఆర్ఓలు (ఎ=ా), సిబ్బంది మరియు స్థానిక నాయకులు, ప్రజలు. రాజ్యాంగబద్ధంగా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని, మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని అధికారులు మండల అభివృద్ధికి, ప్రజా సేవకు కట్టుబడి ఉండాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు.

కార్యక్రమం హాజరైన ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలోని వినాయక మండపాలకు రూ. 50,000 ఆర్థిక సాయం

### - సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్

**నాంపల్లి, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్ ప్రత్యేక ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని తుంగపహాడ్, అశోక్ నగర్, హైదలాపూర్ గ్రామాలలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల మండపాల నిర్వహణ కోసం ఆయన సొంత నిధుల నుండి మొత్తం రూ. 50,000/- నగదును 'శివాజీ యూత్' తదితర ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో గణేష్ ఉత్సవాలను ప్రజలు, యువకులు భక్తిశ్రద్ధలతో, ఐక్యమత్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ విరాళం పంపిణీ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు, దీ=ా గ్రామశాఖ అధ్యక్షులు పులకరం వెంకటయ్య, వార్డు మెంబర్లు నేతల్ల నర్సింహా, గుండాల శ్రీశైలం, నేతల సత్యనారాయణతో పాటు హరికృష్ణ, నరసింహ, శ్రీను, లింగయ్య, మహేందర్, శ్రీకాంత్, చింటు, దండిగా నరేష్, పులకరం అబ్బులు, అంజి, దేవేందర్, కసిరెడ్డి సుధాకర్, మహేష్, గుండాల శివ, మేకల యాదగిరి, పచ్చిపాల అఖిల్ మరియు శివాజీ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి బాటలు వేసిన కేసీఆర్ : అక్కినేపల్లి, భట్టు శివాజీ

**కోదాడ, సెప్టెంబరు 17 (వార్త వేదిక సూర్య):**

గిరిజనుల అభ్యున్నతికి, ఆత్మగౌరవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని బీఆర్ఎస్ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం దూదియా తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన లంబాడీల ఆత్మగౌరవ సభలో వారు పాల్గొని మాట్లాడారు. గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని వారు అన్నారు. ఈ నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేసీఆర్‌కు గిరిజనుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ ద్వారా విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల హక్కులకు బలమైన పునాది ఏర్పడిందన్నారు.

అదేవిధంగా 6 లక్షల మందికి పైగా గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించి భూమిపై హక్కు కల్పించారని, 1,326 తండాలు, 525 గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వయంపాలనకు అవకాశం కల్పించారని తెలిపారు. గిరిజన అభివృద్ధి కోసం రూ.37,779.79 కోట్ల మేర నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి, అల్లుకాని, సర్పంచ్ లావురి రమాదేవి, శ్రీనివాస్, బానోతు వాసు, ఉపసర్పంచ్‌లు, కొర్రా సురేష్, నూనావత్ శకుంతల నాగేందర్, ఎస్‌కే పాషా, షాకీర్, తేజావత్ దూదియా, శంకర్, దేశాయ్, బాలాజీ, బానోతు బాలాజీ, కొక్య లింగయ్య, పండ్ల గోపి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

### -మహా యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి

**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 17**



జిల్లా కేంద్రంలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ నవగ్రహ పూజ రుద్రాభిషేకం శ్రీ విశ్వకర్మ మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమం జరిపించారు విశ్వకర్మ మహా యజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ సురేంద్ర, కౌన్సిలర్ మమ్మద్ నిజాం, రాజేష్ గౌడ్ తదితరులున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో శ్రీ విరాట విశ్వకర్మ భగవాన్ విగ్రహం ఊరేగింపు వైభవంగా పట్టణ పుర వీధుల గుండా సాంప్రదాయ పద్ధతిలో కోలాటాలు భజన సంకీర్తనలు చెక్క భజనమండలి తో వైభవంగా సాగింది. అంతకు ముందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ, స్వర్ణకార సంఘం, కార్పెంటర్స్ సంఘం విశ్వబ్రాహ్మణులు కౌన్సిలర్లు జయలక్ష్మి నగేష్ చారి, ప్రకాష్ చారి పాండు చారి, కొండోజు రవీంద్ర చారి ,ప్రతాప్ చారి, రాజు చారి కేశవాచారి, విష్ణు చారి వేణు చారి తదితరులు పాల్గొన్నారు

## వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులకి ఘన నివాళి

### సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి సెప్టెంబర్ 17(వార్త వేదిక సూర్య)**



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం సిపిఐ(ఎం) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ, వీర తెలంగాణ రైతాంగ సాయుధ చరిత్రను స్మరించుకోవాలి 1946లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అక్రమ పన్నులు, కౌలు రైతులపై దోపిడీకి వ్యతిరేకంగా విస్తరించిన రైతాంగ పోరాటంగా చరిత్రలో నిలిచిందని నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జమీందారీ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేద ప్రజలు సంఘటితమయ్యారని తెలిపారు. దొడ్డి కొమురయ్య అమరత్వంతో 1946 జూలై 4న తెలంగాణ సాయుధ పోరాటం కీలక మలుపు తిరిగిందని 10 లక్షల ఎకరాల భూపంపిణీ జరిగిందని పోరాటంలో నాలుగువేల మంది తమ ప్రాణాలను త్రుణప్రాయంగా అర్పించారని తెలిపారు. వేల గ్రామాల విముక్తం చెందాయన్నారు తెలంగాణ రాష్ట్ర పాఠ్యపుస్తకాల్లోనూ పేర్కొనబడిందని అన్నారు. అనంతరం గ్రామగ్రామాన సంఘాలు ఏర్పడి వెట్టిచాకిరీ నిర్మూలన, కౌలు రైతుల హక్కులు, అధిక భూముల పంపిణీ వంటి డిమాండ్లతో ఉద్యమం విస్తరించిందని తెలిపారు. పోరాట కాలంలో మహిళలు కూడా సాయుధ దళాల్లో, సాంస్కృతిక బృందాల్లో, వైద్య సేవల్లో పాల్గొని కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఒక

చిన్న వృత్తిదారుల కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ తన ఇంటిని సైతం కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుగా మలిచి ఎంతో మంది ఆకలి తీర్చి తన పంట దోచుకోవాలన్న దొరలపై కమ్యూనిస్టు నాయకుడు బి.ఎన్.రెడ్డి సహాయంతో తిరుగుబాటు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శం అన్నారు

తెలంగాణ సాయుధ పోరాటం కేవలం ఆయుధాలు పట్టిన పోరాటమే కాదని, భూమి, భుక్తి, విముక్తి కోసం సామాన్య ప్రజలు తమ హక్కుల కోసం చేసిన విస్తృత ప్రజా ఉద్యమమని అన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన, కౌలు రైతులపై బహిష్కరణలను అడ్డుకోవడం, కూలీల వేతనాల పెంపు వంటి అనేక ప్రజా డిమాండ్లు ఈ పోరాటంలో ముందుకు వచ్చాయని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటంలో అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు ముగింపు పలికినాదని అన్నారు పుచ్చలపల్లి సుందరయ్య మల్లు స్వరాజ్యం భీమిరెడ్డి నరసింహారెడ్డి దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ వంటి పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను కొనసాగించాలని నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య సురేష్ శ్రీనివాస్ మల్లయ్య చంద్రశేఖర్ సైదులు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఘనంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యఅతిథి సిరిసిల్ల రాజయ్య,

**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 17**



ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, , అదనపు కలెక్టర్లు దేవ సహాయం, బి. చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం..

### ఐడీవోసీలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ హరిప్రియ,తో కలిసి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, ప్రజాస్వామ్య విలువలు, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అనేకమంది చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ హరిప్రియ, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఐడీవోసీ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.



## ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలి: ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డి. జానకి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే జోగులాంబ జోన్--7 డీఐజీ కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందించేలా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మౌనేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు..

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):**



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ మౌనేశ్వర స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలతో పాటు మహాయజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక కార్పొరేటర్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల గౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదు

### కురుమూర్తిలో కాంగ్రెస్ దళిత నాయకుల నిరసన

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):**



కురుమూర్తి గ్రామంలో దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల గౌరవం, హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి దళితులు డప్పు చప్పుళ్లతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం ఉండాలని, కులం పేరుతో ఎవరినీ అవమానించడం తగదన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకుని దళిత సమాజాన్ని గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుమన్న, మార్కెట్ యార్డు చైర్మన్ కథలప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాసన్న, సీనియర్ నాయకుడు కురుమూర్తి సురేష్, యూత్ ప్రెసిడెంట్ ఎం. శేఖర్, నాయకులు శంకర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## "చిన్నంబావిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం బీజేపీ మండల శాఖ

**సెప్టెంబర్ 17వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :**

మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి అనుకలి సంపత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపాల్ నాయుడు, మండల ఉపాధ్యక్షుడు గణేష్‌రెడ్డి, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు జింకల కిరణ్‌కుమార్, మండల సీనియర్ నాయకుడు డి.నారాయణ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భగవాన్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను నాయకులు వివరించారు.

## రద్దు చేసిన సర్పంచుల చెక్ పవర్ ను పునరుద్ధరించాలి

### పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి.

**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 17**



ఈరోజు తెలంగాణ పంచాయతీ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిన్న అనగా తేదీ 16.09.2026 రోజున మొల చింతపల్లి సర్పంచ్ వరలక్ష్మి, పెంట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ, కారుకొండ సర్పంచ్ ఉమారాణి లు మాజీ సర్పంచుల2023-24 పెండింగ్ బిల్లులను చెల్లించడంలో కాలయాపన జరిగినందున పై సర్పంచుల యొక్క చెక్ పవర్ ను తాత్కాలికంగా గౌరవ కలెక్టర్ గారు నిలుపుదల చేయడం జరిగింది. ఇట్టి విషయంలో పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు వార్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రామ్ భీష్మ మరియు బాధిత సర్పంచులు వరలక్ష్మి, చిట్టెమ్మ, ఉమారాణి, మరికొంత మంది సర్పంచులు కలిసి శ్రీ గౌరవ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారికి వినతి పత్రం ఇవ్వండి జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు అభివృద్ధికి పూనుకోవాలని 2023-2 4లో పనిచేసిన మాజీ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులను వీదీ రికార్డు ప్రకారం చూసి పరిశీలించి పేమెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా పై సర్పంచుల పై విచారణ చేసి, పరిశీలించి అధికార దుర్వినియోగం చేయలేదని తేలితే వెంటనే చెక్ పవర్ ను పునరుద్ధరిస్తామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు వార్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రామ్ భీష్మ సర్పంచులు శ్రీనివాసులు, సరిత, నాగిరెడ్డి, శ్యామ్, రమేష్, ప్రశాంత్ రెడ్డి, కోటీశ్వర్, గాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన హజ్ యాత్రికుల మెడికల్ స్క్రీనింగ్ శిబిరం

### -మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ పర్యవేక్షణలో టెస్టులు

### -19 మంది యాత్రికులకు స్క్రీనింగ్ టెస్ట్ లు

### -జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్

**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 17**



నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికుల కోసం జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం స్క్రీనింగ్ టెస్ట్ శిబిరం విజయవంతం అయినట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ పర్యవేక్షణలో వైద్యులు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్ర కు వెళ్తున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి తమ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని అదేవిధంగా అందరి కోసం ప్రార్థించాలని కోరారు. ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్ మాట్లాడుతూ హజ్ యాత్రలో తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉంచుతూ ప్రతిరోజు వ్యాయామం చేస్తూ ఉండాలని సూచించారు. యాత్రలో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బిరంలో మొత్తం జిల్లాలోని అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నాగర్ కర్నూల్ నియోజకవర్గాలకు చెందిన హజ్ యాత్రికులు 19 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ లలో డాక్టర్ అజీమ్, వైద్య డాక్టర్ అవినాష్ లతోపాటు వైద్య బృందం సిబ్బంది స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించారు. ఈ శిబిరంలో హజ్ సొసైటీ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షుడు అబ్దుల్ హాక్, మహమ్మద్ ముస్తాఖ్ అహ్మద్, సహాయ కార్యదర్శి హాఫీజ్ మహబూబ్ అలీ, సహాయ కార్యదర్శి మహమ్మద్ షూకూర్, ట్రెజరర్ మౌలా పిరా, సభ్యులు షంషీర్ ఖాన్, యూసుఫ్ గీలిమి, వకీల్ హుస్సమి ,సయ్యద్ తాహెర్, మహమ్మద్ పాషా, మహమ్మద్ ఏజాజ్ నక్షబంది , మహమ్మద్ సలీం, మహమ్మద్ నయీమ్, మొహమ్మద్ న్యామతుల్లా షరీఫ్, ప్రచార కార్యదర్శి నూరుల్ హాక్ పాల్గొన్నారు.

|| శుక్రవారం || సెప్టెంబర్, 18, 2026 సంపుటి : 2, సంచిక : 120

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com



# తెలంగాణ సాయుధ పోరాటానికి సంకేతం పంపిన గడ్డ తుంగతుర్తి

**- ఎమ్మెల్యే మందుల సామేలు**

**తుంగతుర్తి/అడ్డగూడూరు, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య ) :** తెలంగాణ సాయుధ పోరాటానికి సంకేతం పంపిన గడ్డ తుంగతుర్తి అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని ధర్మారంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందు ఉండి కొట్లాడిన కాబట్టి తాను చనిపోయిన ఈ చిహ్నం చిరస్థాయిగా గుర్తుగా ఉండాలనే ఉద్దేశంతో ధర్మారం చెరువు కట్టకు అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం జరుగుతుందని అన్నారు. సాయుధ పోరాటానికి ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కాటూరి రాంచంద్ర రెడ్డి, మందుల లెబి, బీఎన్, స్వరాజ్యం, సీఎల్, నల్ల నరసింహ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల చరిత్ర మర్చి పోలేనిదని గుర్తు చేశారు. నైజాం ప్రభుత్వం ఉస్మాన్ అలీ ఖాన్, కాసిం రజిమీ దొరలతో, దేశ్ముకులతో జంట కట్టి పేద ప్రజలను దోపిడీ చేస్తే 1948లో నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగిందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న (13 నెలల) తర్వాత స్వాతంత్రం వచ్చిందని అన్నారు. నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని నల్లగొండ అంటేనే ఒక చరిత్ర అన్నారు. కమ్యూనిస్టు, కాంగ్రెస్ పోరాటం ద్వారా నైజాం ప్రభుత్వం భారత ప్రభుత్వానికి సరెండర్ అయిందని గుర్తు చేశారు. బీజేపీకి విమోచన దినోత్సవానికి ఎలాంటి సంబంధం లేదని అప్పుడు బీజేపీ పార్టీని పుట్టలేదని అన్నారు. బీజేపీకి త్యాగాలు, పోరాటాలు తెల్వదని అన్నారు, సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని, తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజు అని, తెలంగాణకు విముక్తి కలిగిన రోజు అని పేర్కొన్నారు. ఎంతోమంది తెలంగాణ అమరవీరుల పోరాటాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని 1969లోనే తెలంగాణ ఉద్యమం మొదలైందని ఆనాడే 369 మంది నేల రాలారాన్నారు. మలిదశ ఉద్యమం మొదలై ఎంతోమంది విద్యార్థులు అమరులైతే తెలంగాణ వచ్చిందని వారి త్యాగ ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారికి చిహ్నంగా ఈ స్థూపం విరజిల్లాలని అమరవీరులకు, కాల్చి వేయబడ్డ వాళ్లకు ఈ స్థూపం దిక్సూచిగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు తిరుమలగిరిలోని



ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తనతో పాటు ఉద్యమం చేసిన నాయకులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో చరిత్రలో లేని మెజార్టీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నియోజకవర్గ ప్రజలకు అందేలా చూడడం నాబాధ్యత అని అన్నారు. బిక్కేరు వాగుపై చెక్ డ్యాంలు నిర్మించడం ద్వారా సాగునీరు పుష్కలంగా లభిస్తుందని అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏటిసి భవన నిర్మాణాలను తొందర్లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, తాహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, సర్పంచ్ మేకల మేరీ ఆనంద్ ఆయా గ్రామాల సర్పంచ్లు బాలశౌరి, రమేష్, సోమనారాయణ, అంబేద్కర్, లింగస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విద్యాసాగర్, సోమయ్య కాంగ్రెస్ నాయకులు జోజి, సైదులు, సత్యనారాయణ, సోమిరెడ్డి, రమేష్, రవీందర్ రావు, నరేష్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, ఉమేష్ ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం




**రామన్నపేట సెప్టెంబర్ 17(వార్తా వేదిక సూర్య: ):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో పోరాటయోధుల త్యాగాల ఫలితంగానే నిజాం సంస్థానంలో భాగమైన తెలంగాణ 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. వారి త్యాగాల నుంచి నేటి తరం మరింత స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయకపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం లభించలేదన్నారు. నిజాం నియంతృత్వ పాలన, దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సైతం బందూకులు చేతబట్టి తెలంగాణ విమోచన కోసం పోరాడారని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలోనే అరుదైన ప్రజా పోరాటం తెలంగాణలో జరిగిందన్నారు. భారత ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పోలీస్ చర్య చేపట్టడంతో నిజాం సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తి తీసుకొని ప్రజా సమస్యలపై పోరాడాలి



**వలిగొండ: సెప్టెంబర్ 17 ( వార్తా వేదిక సూర్య ) :** వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం , గోపరాజుపల్లి గ్రామాలలో తెలంగాణ సాయుధ పోరాట స్వతంత్రం సమర యోధులు కామ్రేడ్ బొడిగ వెంకటయ్య అండమ్మ , పాలకూర్ల శంకరయ్య,యాస సత్తిరెడ్డి, మారోజు సత్తయ్య ల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఎగరవేసి కామ్రేడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య , సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిఎల్లంకి మహేష్ లు సంయుక్తంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే తెలంగాణ ప్రాంతాన్ని సెప్టెంబర్ 17 ,1948 లో భారత్ లో విలీనం చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు పోలేపాక యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి లు నార్కట్పల్లి మచ్చగిరి,సలిగంజి కృష్ణ కుమార్, శాఖ సహాయ కార్యదర్శి ఓర్సు స్వామి, యాస జనార్దన్ రెడ్డి, వద్దేపల్లి లక్ష్మమ్మ, పాలకూర్ల దర్శన్, పాలకూర్ల అంజయ్య, సుమన్, అండాలు పాలకూర్ల యాదయ్య, పాలకూర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**మోత్కూరు, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మోత్కూరులో గురువారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.జ్యోతి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలాజీ నాయక్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, గ్రంథాలయం వద్ద గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి సింగిల్ విండో కార్యాలయం వద్ద పి ఏ .సి.ఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు లు ఆవిష్కరించారు.



# యాదాద్రి భువనగిరి

## విశ్వకర్మ భగవానుడి సేవలు స్ఫూర్తిదాయకం

**- శిల్పకళ, నిర్మాణం, చేతివృత్తులు, సాంకేతిక నైపుణ్యాలకు**

**ఆయన సేవలు ఆదర్శం: గుత్తా సుఖేందర్ రెడ్డి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 17 ,వార్త వేదిక సూర్య :** శిల్పకళ, నిర్మాణ రంగం, చేతివృత్తులు, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి భగవాన్ విరాట్ విశ్వకర్మ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు, ఎస్పీ అక్షాంష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీలతో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంప్రదాయ వృత్తులు, చేతివృత్తులు, సాంకేతిక నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ కుల నాయకులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామ పంచాయతీలో వైభవంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'ప్రజా పాలన దినోత్సవం' పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా మహాత్మా గాంధీ, ఇతర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పాలన కొనసాగుతుందని, గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజా పాలన ద్వారా గ్రామాల్లో పారదర్శకమైన సేవలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పల్లెర్ల చేనేత సంఘం చెక్ పవర్ సభ్యుడిగా గుర్రం మల్లేషం ఎన్నిక



**ఆత్మకూరు (ఎం),సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోని మిశ్రమ చేనేత సహకార సంఘ భవనంలో సంఘ అధ్యక్షులు పొడుగు వెంకటేశం అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుని, సంఘ డైరెక్టర్ గుర్రం మల్లేషం ను చెక్ పవర్ సభ్యుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చెక్ పవర్ సభ్యుడిగా నియమితులైన గుర్రం మల్లేషం మాట్లాడుతూ--- తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘ అధ్యక్షులు పొడుగు వెంకటేశం, ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం, కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, కోశాధికారి సాయిని పురుషోత్తం, అలాగే డైరెక్టర్లు వట్నాల వెంకటేష్, జంజీరాల సోమయ్య, ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు, రాపోలు శ్వేత వెంకటేష్‌లకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చేనేత సహకార సంఘ అభివృద్ధికి, చేనేత కళాకారుల సంక్షేమానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఆకాంక్షించారు.

## పల్లెర్ల క్లస్టర్‌లో ప్రకృతి వ్యవసాయం, పద్ధతులపై అధికారుల సమీక్ష



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 17, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామంలో అమలుచేస్తున్న జాతీయ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతిని జిల్లా సమన్వయకర్త విక్రమ్ గురువారం సమీక్షించారు.స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ కుమార్ సమక్షంలో ప్రకృతి వ్యవసాయం, సి.ఆర్.పి.ల పనితీరు, క్షేత్రస్థాయిలో చేపడుతున్న సహజ వ్యవసాయ కార్యక్రమాలు, రైతులకు కల్పిస్తున్న అవగాహన తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ--- సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు మరింత అవగాహన కల్పించి, ఈ కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ సమీక్షా కార్యక్రమంలో స్థానిక రైతులు జంగ రవి, మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చేయూత

**- మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత**



**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన గాజరాజు సురేష్ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బుగ్గ కొమరయ్య ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు, పేదింటి ఆడపడుచుల వివాహాలకు బీర్ల ఫౌండేషన్ ద్వారా అనిత అందిస్తున్న ఆర్థిక తోడ్పాటును విశేషంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు జూకంటి మధు, బాల్ద మధు, నక్కిర్త ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, భూమండ్ల ఇస్తారి, దడిగె నర్సింలు, మండల నాయకుడు అద్దమడుగు నాగరాజు, మహిళా నాయకురాలు అంగడి మహేశ్వరి, బీఎల్ఏలు బోట్ల నాగులు, కొల్లూరి రంజిత్, గాజరాజు నాగులు, గాజరాజు శివ, గాజరాజు జహంగీర్, వడ్డేబోయిన మచ్చగిరి, వడ్డేబోయిన మహేష్, వడ్డేబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



**రామన్నపేట సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రామన్నపేట సుభాష్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అవినీతి రహిత పాలన అందించేందుకు మోదీ చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వనం అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు కట్ట యాదయ్య, సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, జెల్లా లక్ష్మీనారాయణ, మన్యం పద్మారెడ్డి, రాపోలు స్వామి, శనగొండ భిక్షమాచారి, భాస్కరచారి, సురవి హరిబాబు, జనరల్ సెక్రటరీ జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్‌చారి, ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, కార్యదర్శులు గన్నెబోయిన మధు, బతుక నరేష్, రేపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కొంతం నరసయ్య గౌడ్, కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆలేరు సెప్టెంబర్ 17, వార్త వేదిక సూర్య:** ఆలేరు మండల పరిధిలోని కొల్లూరు గ్రామం గ్రామానికి చెందిన కొంత నరసయ్య గౌడ్,ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్ది రోజులుగా క్రితం మృతిచెందినారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి,న పి,ఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి 50, కేజీల బియ్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పారినంది భాస్కర్, 3000 రూపాయలు, ఆర్థిక సహాయం చేసి,కొంతం నరసయ్య గౌడ్, కుమార్లకు కుటుంబ సభ్యులకు అందజేశారు., ఈ కార్యక్రమంలో, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ, అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, శివరాత్రి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్,పిల్లలు మర్రిశంకరయ్య,కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, గాజుల ఆంజనేయులు, ఉప సర్పంచ్ గాజుల దశరథ దార బాలస్వామి,, మాజీ వైస్ ఎంపీపీ, గాజుల లావణ్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యాదపాక మల్లేష్, యాదగిరి, అచ్చి ని,భిక్షం కట్కూరి రవి, కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు బరపట్టి నర్సింగ్, కాసాని కరుణాకర్, ఇమ్రాన్, కొంతం నరసయ్య సోదరుడు,కుమారులు,కుటుంబ సభ్యులు, కొంతం మల్లయ్య గౌడ్, కొంతం రాజు, శ్రీనివాస్, సందీప్ మాజీ వార్డు సభ్యులు కొంతం ,వెంకటేష్, కొంతం బాలరాజ్ కొంతం స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయుత



**మోత్కూరు, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అంగడి బజార్ కు చెందిన ఎడ్ల శేఖర్ ఇటీవల అకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ కుటుంబాన్ని మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా గురువారం పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న గుప్తా మాట్లాడుతూ శేఖర్ చిన్నతనంలో అకాల మృతి చెందడం దుర్మార్గకరమన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కారు పోతుల వెంకన్న గౌడ్, స్థానికులు బొల్లెపల్లి శ్రావణ్ కుమార్ ఎడ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**మోత్కూరు, సెప్టెంబర్ 17 ( వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మల్లెపాక వెంకటయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో చికిత్స పొందారు . నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటయ్య ఇటీవల ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి గురువారం ఆయనకు 57 వేల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరైన 57 వేల రూపాయల చెక్కును మండల కాంగ్రెస్ నాయకులు బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, గుండగోని రామచంద్రు, జిల్లా నాయకులు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గడ్డం సోమ నర్సయ్య, చేతరాశి అంజయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, కందుకూరి మురళి, ఉయ్యాల అంజయ్య బందెల రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 17 (వార్త వేదిక సూర్య) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి వృద్ధులకు, పీ హెచ్ సీలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ముందుగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కూరాకుల అరుణ, జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల నరసింహ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తోట సరస్వతి, దేశబోయిన నాగరాజు, కోశాధికారి మరాటి కుమారస్వామి, ఎస్సీ మోర్చా నాయకులు చింత శంకర్, బూత్ అధ్యక్షులు నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఏవో మాధవి లత**



**మోటకొండూర్, సెప్టెంబర్ 17 (వార్త వేధిక సూర్య):-** మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమం గురువారం కొనసాగింది. వ్యవసాయ శాఖ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను పరిశీలించి, సాగు చేస్తున్న పంటల వివరాలు, విస్తీర్ణాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమాచారాన్ని కచ్చితంగా, పారదర్శకంగా నమోదు చేయడమే లక్ష్యంగా ఈ సర్వే చేపట్టినట్లు మండల ఏవో మాధవి లత తెలిపారు. రైతులు తమ పొలాల వివరాలను సర్వే సిబ్బందికి అందించి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవీలత, ఏఈఓ స్నేహ, సర్వేయర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 120 || శుక్రవారం || సెప్టెంబర్, 18, 2026



# యాదాద్రి భువనగిరి

## యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యం మెగా జాబ్ మేళా

**19న కోదాడలో మెగా జాబ్ మేళా.. ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**




**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 17 ,వార్త వేదిక సూర్య :** యువతకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ఈ జాబ్ మేళా ఏర్పాట్లపై పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులతో అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని జాబ్ మేళా ద్వారా యువతకు అందుబాటులోకి రానున్న ఉద్యోగ అవకాశాలపై చర్చించారు. వివిధ పరిశ్రమలు, సంస్థలు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలతో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఇన్‌చార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా ఎస్పీ అక్షంశ్ యాదవ్, అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**- సోమేశ్వరాలయంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు**

**- పాల్గొన్న మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర**



**యాదాద్రి భువనగిరి/ వార్తావేదిక సూర్య :-** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా భాగంగా భువనగిరి పట్టణంలోని పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర, బీజేపీ ఫ్లోర్ లీడర్ సుచరిత,మహిళా మోర్చా నాయకులు కుమరిండ్ల లక్ష్మి మాధవి, శామకూర చిత్రలేఖ, మందుల లక్ష్మి, కౌన్సిలర్ లు శారద,స్వర్ణలత, యాస్మిన్, బిజెపి నాయకులు వెంకట లక్ష్మి, మేడేపల్లి జ్యోతి, యశోబోయిన లక్ష్మీ శోభ, అనిత తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడి జట్టు ఎంపిక

**ఆలేరు సెప్టెంబర్ 17 వార్తా వేదిక సూర్య.:** ఈనెల 20,న ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం 10, గంటలకు జూనియర్ బాలికల జూనియర్ బాలుల ఎంపిక జరుగుతుంది సబ్ జూనియర్ బాలికల విభాగంలో పాల్గొని వారు 55 కిలోల లోపు బరువై ఉండి13/12/2010 తర్వాత జన్మించి 16 సంవత్సరాల లోపు ఉండాలి. జూనియర్ బాలల విభాగంలో పాల్గొని 75,కిలోల లోపు బరువు ఉండి5/11/2006 తర్వాత జన్మించి 20,సంవత్సరాలలోపు ఉండాలి. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరి ఆధార్ కార్డు ఎస్ఎస్సి మేము వెంట తీసుకొని రావాలి ఇందులో ఎంపికైన జట్టు ఇందులో ఎంపికైన జట్లు నెల 26,నుండి 29,వరకు సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారు. ఇతర విషయాలకై సెల్ నెంబర్,7702626927 నెంబర్ కు సంప్రదించగలరు. యాదాద్రి,జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, పూల నాగయ్య..

## అమరుల త్యాగాలు చిరస్థాయిలో నిలిచిపోతాయి

**- ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు,/అడ్డగూడూరు సెప్టెంబర్ 17 వార్తా వేదిక సూర్య.:** తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన తెలంగాణ ప్రజల చిరస్థాయిలో నిలిచిపోతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన అమరుల స్మారక స్థూపం శంకుస్థాపన చేశారు. అనంతరం అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ స్వేచ్ఛ కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరుల త్యాగాలు వెలకట్టలేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మన జోజి కార్యదర్శులు వల్లంబట్ల రవీందర్, పాశం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జెడ్పి సీఈవో

**మోత్కూరు, సెప్టెంబర్ 17 ( వార్త వేదిక సూర్య):** మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి ఎన్ శోభారాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా మండలంలోని వివిధ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం మోత్కూరు మున్సిపల్ కేంద్రం నుండి ఆరెగూడెం మీదుగా ముషిపట్ల మీదుగా దత్తప్ప గూడెం వరకు నడుస్తున్న రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ రోడ్డు పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముషిపట్ల పాఠశాలను సందర్శించి స్వచ్ఛ తాహి సేవ పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ముశిపట్ల లో సంఘాల భవనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంట్లో నిర్మాణం, హార్టికల్చర్ తోటల పెంపకం గురించి సంబంధిత అధికారులకు పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ నాయక్, ముషిపట్ల సర్పంచ్ పైళ్ళ నర్సిరెడ్డి , పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కమ్యూనిస్టులే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు

**- బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు**






**చౌటుప్పల్ సెప్టెంబర్ 17 వార్తా వేదిక సూర్య.** సెప్టెంబర్ 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గురువారం రోజున కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కమిటీ, మండల కమిటీల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, సాగిన వీర తెలంగాణ సాయుధం రైతాంగ పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. భారతదేశవ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాహిత పోరాటాన్ని వక్రీకరించి కుట్ర జరుగుతుందని ఇది ఇందుకులకు ముస్లింలకు మధ్య జరిగిన గొడవని మతోన్మాదులు అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నారని నిజంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మతం పోరాటం కాదని వర్గ పోరాటం అని అన్నారు. ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని మతోన్వాదులకు అనువంత సంబంధం లేదని అన్నారు. భూమి బుక్ పెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం అంటరానితనం కుల వివక్ష దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన మహోజ్వల పోరాటమే తెలంగాణ రైతు సంఘం పోరాటమని అన్నారు. వేలమంది కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ పోరాటంలో అమరులయ్యారని అన్నారు. ఇట్లాంటి మహత్తర పోరాటాన్ని విమోచన దినమని, విద్రోహ దినము అని రకరకాల పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఇది విద్రోహ దినం విమోచన దినం కాదు విలీన దినమని అన్నారు.లి ఇది వేరు తెలంగాణ కాదు ఇది వీర తెలంగాణ అని అన్నారులి ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, గంగాదేవి సైదులు, నాయకులు, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, యాట బాలరాజు, కొండే శ్రీశైలం, ఆకుల ధర్మయ్య, పర్ని ధర్మారెడ్డి, ఉష్కాగుల శ్రీను, కందగట్ల ఆనంద్, మహేష్, రాజు, చికూరు ఈ దయ, మోగుదాల రాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లు వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**- భక్తి, సేవాభావంతో ఉత్సవాలు నిర్వహించాలి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 17 , వార్త వేదిక సూర్య :** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం సందర్శించారు. ఇందిరానగర్‌లో అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంతో పాటు గంజ్‌లో బజరంగ్ వ్యాయామశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వాదాలు పొందారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలవడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. యువత ఉత్సవాల నిర్వహణలో ముందుండి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం, సేవా కార్యక్రమాలు చేపట్టడం మంచి సంప్రదాయమని పేర్కొన్నారు.

**భక్తి, సేవతో ఉత్సవాలకు మరింత ప్రత్యేకత:**

గణేష్ ఉత్సవాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా సమాజహితం కోసం ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. యువత ఐక్యతతో ముందుకు సాగితే ప్రజలకు మరింత ఉపయోగకరమైన కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు. వినాయకుడి ఆశీస్సులతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాటు శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ వేడుకలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల--వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, సీనియర్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అరుంధతి యూత్ సభ్యులు, బజరంగ్ వ్యాయామశాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## దేశ అభ్యున్నత కోసం మహిళలు తమ శక్తిని చాటారు

**42. వ్యవస్థాపక దినోత్సవం లో పాల్గొన్న.**

**ఎర్రబెల్లి స్వర్ణ నీలం పద్మ**




**ఆలేరు : సెప్టెంబర్ 17 వార్త వేదిక సూర్య.:** అఖిలభారత మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గాంధీభవన్లో అఖిలభారత మహిళా కాంగ్రెస్ 42 వ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. పి,సిసి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పదవి చేపట్టిన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బొట్టుపెట్టి మహిళా లు అందరూ హారతులు ఇచ్చి సన్మానించడం జరిగింది. ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ముందుండాలని గతంలో మహిళల కోసం రజియా సుల్తానా రుద్రమదేవి సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ ఎంతోమంది వీర మహిళలు అభివృద్ధి పోరాడారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహిళా శక్తిని చాటారని అన్నారు. నేటి మహిళలు నారి శక్తి,ని స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తి చాటాలని అన్నారు మహిళలు శక్తివంతంగా పనిచేయాలని 1984,సెప్టెంబర్ 15 రోజున బెంగళూరులో జాతీయ మహాసభ జరిగింది. ఈ సభను స్వర్గీయ మాజీ, ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభించారు అప్పటినుండి సెప్టెంబర్ 15న మహిళా కాంగ్రెస్ ఓ ఫ్రంట్ లగా,ఆర్గనైజేషన్ గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర జిల్లా మండలాల పట్టణ స్థాయిలలో విస్మరించిందన్నారు. మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. మహిళా సాధికారిత ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. మహిళా సాధికార త ప్రతి ఒక్క మహిళా జీవితాలలో వెలుగులలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లక్ష్యమని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలుగా వ్యాపారంలో రాణించి తమ ప్రతిభతో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం పేరుతో, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులు ఆర్టీసీ డ్రైవర్లు గా మహిళా క్యాంటీన్లను మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు. రేవంత్ అన్న ప్రభుత్వం రాబోయే వచ్చినా అభ్యర్థులను గెలిపించి దిశగా మహిళా కాంగ్రెస్ ముందుంటుందని ఎర్రబెల్లి స్వర్ణ నీలం పద్మ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ లక్ష్మి, కవిత, ఉషశ్రీ, మాధవి, జ్యోతి, అనురాధ, వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి, బి రేఖ, శైలజ, లక్ష్మమ్మ, నిర్మలా, రమాదేవి, డి నాగమణి, పావని, సాత్విక, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు డిజైన్ మహిళా అధ్యక్షురాలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉపసర్పంచ్ వీరయ్య**



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 17 (వార్తా వేదిక సూర్య) :** మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కంబాల వీరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు అత్యంత చరిత్ర కలిగిన దినమని, నిజాం పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం, చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పొన్నాల లక్ష్మి, చిగుళ్ల గంగరాజు, కత్తుల సతీష్, ఆకుల రేణుక, గ్రామస్తులు వల్లంభట్ల రవీందర్ రావు, పనుమటి బిక్షం, మాధ వెంకన్న, బండి నాగరాజు, చేతల రవి, కన్నెబోయిన ప్రవీణ్, గ్రామపంచాయతీ సిబ్బంది సోమయ్య, గోపయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

### వినాయక చవితి ఉత్సవాలలో పోలీస్ కావాతు



**ఆలేరు సెప్టెంబర్ 17. వార్తా వేదిక సూర్య :** ఆలేరు పట్టణ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణ కేంద్రంలో పలు వార్డులలో, ఆలేరు సీఐ మాదాస్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ కావాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్, ఎస్సై వినయ్ ఆలేరు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక సాయం అందజేసిన బాల్యమిత్రులు

**ఆలేరు సెప్టెంబర్ 17, వార్తా వేదిక సూర్య:** ఆలేరు మండలం, మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న కొంతం సందీప్ కుమార్ గౌడ్ తన తండ్రి కొంతం,నరసయ్య గౌడ్ మృతి చెందినారు, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కొంతం సందీప్ కుమార్ వారి సోదరుడును ,పరామర్శించి, వారి బాల్యమిత్రులు 2009 -10 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన, పూర్వవిద్యార్థుల తన కు 20,వేల రూపాయలు, వారికి ఆర్థిక సాయం అందజేశారు.

## ఎయిమ్స్ ఆవరణలో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**- సేవాహీ సంకల్ప దీపం అభియాన్'లో పాల్గొన్న డా. బూర నర్సయ్య గౌడ్**



**యాదాద్రి భువనగిరి /వార్త వేదిక సూర్య:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ (ఎూ××మీూ) ఆసుపత్రి ఆవరణలో 'సేవాహీ సంకల్ప దీపం అభియాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. బూర నర్సయ్య గౌడ్ ఎయిమ్స్ ఆవరణలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, దీపాలు వెలిగించారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో భారతదేశం 'వికసిత్ భారత్' గా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ప్రజాసేవకు అంకితం కావాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, బీబీనగర్ మండల అధ్యక్షుడు సదానందం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రామచంద్ర, నాయకులు ప్రభాకర్, నరేష్ నాయక్, వంశీ, ప్రదీప్, రేణుక తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**